


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

బుధవారం 2 జూలై 2025 7 పేజీలు




### గ్రూప్ రాజకీయాలు వీడి
# కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి
## - ఇన్‌ఛార్జ్ మంత్రి సీతక్క పిలుపు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలో గ్రూప్ రాజకీయాలను పక్కనబెట్టి మంచి కార్యకర్తలుగా పేరు తెచ్చుకోవాలని నిజామాబాద్ జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సీతక్క కాంగ్రెస్ శ్రేణులకు పిలుపు నిచ్చారు. నగర శివారులోని ఈవీఎం గార్డెన్‌లో నిర్వహించిన జహీరాబాద్ పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు.

**- బీఆర్ఎస్ ప్రభుత్వంపై సీతక్క తీవ్ర విమర్శలు**

నిధులు, నియామకాలు అని చెప్పిన బీఆర్ఎస్ పార్టీ నిధులన్నింటినీ కేసీఆర్ కుటుంబసభ్యులు తరలించుకుపోగా నీళ్లన్నీ ఫామ్ హౌజ్‌లోకి తరలించిందని సీతక్క ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలేశ్వరంగా మారిందని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ఒకప్పుడు వరి వేస్తే రైతులకు ఉరి పడ్డట్టే అని ఎద్దేవా చేశారని గుర్తుచేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం సన్నబియ్యం పండించిన(మిగతా 2లో)



# యూరియా కోసం యుద్ధమేనా?
## - సొసైటీల ముందు సోమసిల్లుతున్న రైతులు
## - అందని యూరియా - అంతా మాయేనా?

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండలంలోని పడగల్ వేల్పూర్, పచ్చల నడుకుడా తదితర సొసైటీ కేంద్రాలలో యూరియా సరిపోయినంత రాకపోవడంతో రైతులు నానా అవస్థలు పడుతున్నారు. గత సంవత్సరం యూరియా ఒక్కో సొసైటీకి ఒక్కో యూనిట్లకు దాదాపుగా 18 వందల యూరియా సంచులు రావడంతో రైతులకు యూరియా కొరత ఏర్పడకుండా సమృద్ధిగా (మిగతా 2లో)





### భూసేకరణ ప్రక్రియలో
# జాప్యానికి తావు ఉండొద్దు



## - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

జిల్లాలో చేపట్టే రోడ్ల విస్తరణ, ఇతర అభివృద్ధి పనులకు సంబంధించి జాప్యానికి తావు లేకుండా భూ సేకరణ ప్రక్రియ, చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చొరవ చూపాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఐడీఓసీ వీసీ కాన్ఫరెన్స్ హాల్ లో రోడ్ల విస్తరణ, రైల్వే పనులు, నీటి పారుదల, (మిగతా 2లో)

### తాడ్వాయి మండలంలో పర్యటించిన
# జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలంలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా మండలంలోని నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ గృహాలను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు అలాగే హౌసింగ్ మెజర్మెంట్ ప్రకారం మాత్రమే ఇండ్ల నిర్మాణం జరిగేలా చూడాలని రెవెన్యూ అధికారుల తో సమన్వయం చేసుకుంటూ ఉచిత ఇసుక సరాఫరాకు చర్యలు తీసుకోవాలని డి సుభాష్‌ను ఆదేశించారు. మండలంలోని సిస్ (మిగతా 2లో)



### గణనీయంగా తగ్గిన
# రోడ్డు ప్రమాదాలు
## - జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జిల్లాలో రోడ్డుప్రమాదాల నివారణకు తీసుకున్న భద్రతా చర్యలు, కట్టుదిట్టమైన నిబంధనల అమలు ఫలితంగా ఈ సంవ త్సరంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య గత సంవత్సరం 6 నెలల కాలముతో పోల్చితే గణనీయంగా తగ్గింది. 2024లో 317 రోడ్డు ప్రమాదాలు జరుగగా 2025 లో 282 కి తగ్గించగలిగాము. ముఖ్యముగా మరణాల కేసులు 152 నుండి 120కి అనగా 21% తగ్గుదల, మరణించిన వారి సంఖ్య 160 నుండి 125కి అనగా 22% తగ్గుదల ఉన్నది. ఇది చాలా శుభసూచకముగా చెప్ప వచ్చు. ఈ గణాంకాలు రోడ్డు ప్రమాదాలను తగ్గించి వెలకట్టలేని విలువైన ప్రాణాలను కాపాడాలనే ఉద్దేశముతో ప్రతీరోజు వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ మరియు లైసెన్స్ లేని వారిని, అతి వేగంగా ప్రయాణించు వారిని గుర్తించి చాలానాలు వేయడం వల్ల సాధ్యమయ్యాయని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. 6 నెలల కాలములోనే 75, 179 లైసెన్స్ లేనివారు, అతివేగంగా-43,348, విత్ అవుట్ హెల్మెట్-16,340 (మిగతా 2లో)

# యూరియా కోసం యుద్ధమేనా?

**(మొదటి పేజి తరువాయి)**

పంటలకు అందించారు. కానీ ప్రస్తుతం ఒక్కో సొసైటీ కేంద్రానికి సరఫరా అంతంతమాత్రంగా ఉండటంతో గత సంవత్సరానికి పోలిస్తే 50 శాతం మాత్రమే యూరియా రావడంతో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. సొసైటీల ముందు బారులు తీరుతూ యూరియా సంచుల కోసం నానా అవస్థలు పడుతున్న దృశ్యం అందర్నీ కలవరపెడుతుంది. అయితే యూరియా సంచుల కొరత అనేది సృష్టిస్తున్నారా లేదా నిజంగానే సొసైటీ కేంద్రాలకు సరఫరా లేకుండానే ఇబ్బందులు అవుతున్నాయా అనేది అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోయింది. గత సంవత్సరం ఇదే విధంగా యూరియా కొరత ఏర్పడడంతో స్థానిక ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పై అధికారులతో మాట్లాడి రైతులకు యూరియా కొరత లేకుండా చేశారని బిఆర్ఎస్ నాయకుల వాదన. ఇప్పుడున్న కాంగ్రెస్, నాయకులు రైతులకు అందవలసిన యూరియా సంచుల కొరతకు టిఆర్ఎస్ హయాంలో బకాయిల వల్ల నే ఈ కొరత ఏర్పడిందని స్థానిక నాయకులు చెబుతున్నారు. ఏది ఏమైనా రెండు పార్టీల మధ్య జరుగుతున్న అంతర్గత పోరు రైతులకు నష్టాన్ని తెచ్చిపెడుతుంది. పడగల్ సొసైటీకి ఈరోజు 900 బస్తాలు యూరియా సంచులు రావడంతో ఒక గంట వ్యవధిలోనే రైతులు కొనుగోలు చేశారు. అలాగే అంక్సాపూర్ కుకునూర్ కొమనపల్లి గ్రామాలకు కూడా యూరియా రావడంతో రైతులకు కాస్త ఊరట లభించింది. ప్రధానంగా మొక్కజొన్న సోయాబీన్ పసుపు పంటలకు మొలక దశ రాగానే 20 రోజులకు ఎదుగుదల కావడానికి యూరియా అత్యంత ప్రామాణికంగా పనిచేస్తుంది. ఒకవైపు వర్షాలు అంతంత మాత్రంగా ఉండడంతో దానికి తోడు ఈ యూరియా లభించకపోవడం రైతులకు నానా అవస్థలు ఎదురవుతున్నాయి. వర్షాలు సమృద్ధిగా ఉంటే కనీసం పంటలకు నత్రజని శాతం అందేదని ఇటు మందులు సరఫరా కాక ఇటు వర్షాలు లేక రైతులు బిక్కుబిక్కుమంటున్నారు. స్థానిక నాయకులు యూరియా కొరతంలో ఎలాంటి అపోహాలు పెట్టుకోవద్దని రైతులకు కావాల్సినంత కచ్చితంగా సరఫరా చేస్తామని కొంతమంది అపోహలను సృష్టిస్తూ రైతులకు ధైర్యాన్ని సన్నగిల్లే విధంగా మాట్లాడటం సరికాదని కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడ్డారు. మరి నిజంగానే యూరియా కొరత లేదా ఉంటే రైతులు పడిగాపులు, ఖాయవలసిన అవసరం ఎందుకు ఉంది అనేది ప్రతిపక్షాల ఆరోపణ. మొత్తానికి యూరియా పంచాయతీ రెండు పార్టీల మధ్య యుద్ధమే జరిగే విధంగా ఉన్నట్టు అనిపిస్తుంది. ఏది ఏమైనా రైతులకు కనీస అవసరాలు కల్పించాల్సిన బాధ్యత స్థానిక నాయకుల పై ఉందని భావించి పార్టీలకతీతంగా రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేకపోతే రైతుల యొక్క నష్టాన్ని ఇరువర్గాలు పూడ్చే విధంగా ఉండాలని రైతుల అభిప్రాయపడుతున్నారు.

# గ్రూప్ రాజకీయాలు వీడి కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

రైతులకు రూ. 500 అదనంగా ఇస్తోందని ఆమె వెల్లడించారు.

**- జులై 4న హైదరాబాద్ సభను విజయవంతం చేయాలి**

జులై 4న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరిగే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ విస్తృత సమావేశాన్ని విజయవంతం చేయాలని సీతక్క పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యకర్తలంతా "ఒక తల్లి బిడ్డలా" కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

**- కాంగ్రెస్ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి**

దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలోని పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని సీతక్క కొనియాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లలో కేవలం 90 వేల ఇళ్లు మాత్రమే మంజూరు చేసిందని, అందులో సగానికి పైగా బిల్లులు ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందని తెలిపారు. అలాగే, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నీ ప్రజల్లోకి వెళ్లే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆమె సూచించారు.

**- బీజేపీ, బీఆర్ఎస్‌లపై షబ్బీర్ అలీ విమర్శలు**

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ గత పదేళ్లలో రాష్ట్రాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం నాశనం చేసిందని విమర్శించారు. దేశంలో డబుల్ ఇంజిన్ సర్కార్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఏం సాధించారని బీజేపీ నాయకులను ప్రశ్నించారు. కాళేశ్వరం నీళ్లు వాడకపోయినా దేశంలో వరి పండించే రాష్ట్రాల్లో తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎంపీ సురేశ్ షెట్కార్, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, జీవన్ రెడ్డి, భూపతిరెడ్డి, మదన్మోహన్, లక్ష్మీ కాంతారావు, సంజయ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ అన్వేష్ రెడ్డి, నుడా ఛైర్మన్ కేశవేణు, నేతలు వీరం బొజ్జ బండి రవి, అరికెల నర్సారెడ్డి, నర్సింగ్ రావు, నరేష్ యాదవ్, సునీల్ రెడ్డి, అనిల్ రెడ్డి, కైలాస్ శ్రీనివాస్, ఏనుగు రవీందర్ రెడ్డి, పాల్గొన్నారు.

# గణనీయంగా తగ్గిన రోడ్డు ప్రమాదాలు

**(మొదటి పేజి తరువాయి)**

డ్రంక్ అండ్ డ్రైవ్-5942 చలానాలు వేయడం జరిగింది. అదేవిధముగా 28 బ్లాక్ స్పాట్స్ గుర్తించి సంబంధిత రోడ్లు, శాఖల వారితో మాట్లాడి నివారణ చర్యలు తీసుకోవడం జరిగింది అని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపారు.

**- తగ్గిన దొంగతనం కేసులు**

దొంగతనం కేసులు గత సంవత్సరం 259 కాగా ఈ సంవత్సంరలో 214 అయ్యి 17% తగ్గించగలిగాము. ఇందులో ప్రజలందరికీ తగు జాగ్రత్తలు తెలియజేయడము ప్రజలతో మమేకమై గస్తీ దళాలు ఏర్పాటు చేయడం వలన సాద్యమయ్యింది.

**తగ్గిన మహిళలపై వరకటనపు వేదింపు కేసులు:**

గత సంవత్సరం 174 కేసులు కాగా ఈ సంవత్సరంలో 167 తగ్గినవి.

**జైలు శిక్షలు**

ఈ సంవత్సరం ఇప్పటివరకు నిందుతులకు (06) కేసులలో జీవితఖైదీ శిక్షలు (12) కేసులలో 7 సం,, లోపు శిక్షలు పడినవి. ఇలా నేరాలుచేసిన వారి పై కఠినమైన చర్యలు తీసుకోవాడమే కాకుండా కచ్చితముగా శిక్షలుపడే విదముగా సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిపూర్ణంగా వాడుకోవడములో జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది.

**అంతరాష్ట్ర పార్ధి గ్యాంగ్ పట్టివేత**

(11) మంది సభ్యులు ఒక ముఠా గా ఏర్పడి (పార్ధి గ్యాంగ్) రాత్రి సమయాల్లో జాతీయ రహదారులపై ఆగి ఉన్న వాహన దారులను లక్ష్యం గా చేసుకొని వాహనాల అద్దాలను పగులగొట్టి, వాహనదారులపై దాడి చేసి వారిని గాయపరిచి, బెదిరించి వారి వద్ద నుండి డబ్బులు, విలువైన వస్తువులను మొబైల్ ఫోన్ లను దొంగిలిస్తున్నారు. వీరిని అందరని మన జిల్లా పోలీసులు పట్టుకొని అరెస్ట్ చేయడం జరిగింది.

**ఫోన్స్ రికవరీ**

CIER అప్లికేషన్ ద్వారా ఇప్పటివరకు పోగొట్టుకున్నవారి (3265) మొబైల్ ఫోన్స్ సుమారు రూ. 7 కోట్ల విలువ గల వాటిని రికవరీ చేసి బాధితులకు ఇవ్వడం జరిగింది. గత 6 నెలల కాలములోనే 452 రికవరీ చేయడం జరిగింది. రాష్ట్ర స్తాయిలో కమీషనరేట్స్ లో కాకుండా జిల్లాల పనితీరులో మన జిల్లా ప్రథమ స్థానంలో కలదు.

**కారుణ్య నియామకాలు**

గాంధారి పోలీస్ స్టేషన్ పరిదిలో ఘోర రోడ్డు ప్రమాద సంఘటనలో విధి నిర్వహణలో వడ్ల రవి (కానిస్టేబుల్) అసువులుబాయగా అతని భార్య అయిన సౌఖ్య, అదేవిధముగా ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ రమేష్ అనారోగ్యంతో చనిపోగా కుమార్తె మానస లకు కారుణ్య నియామకాలలో భాగంగా 2 నెలల లోపే కాలములోనే జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగ ఉత్తర్వులను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఐపీఎస్ అందజేయడం జరిగింది.

**పారదర్శక బదిలీలు.**

హెూంగార్డు నుండి ఏఎస్ఐ స్థాయి వరకు 192 మంది సిబ్బందికి కౌన్సిలింగ్ చేసి స్పౌస్, సీనియారిటీ, హెల్త్ గ్రౌండ్స్ పరిగణలోకి తీసుకొని బదిలీల ప్రక్రియ పారదర్శముగా పూర్తిచేయడం జరిగింది.

**కొత్త లోగో ఆవిష్కరణ**

Fearless Always. Vigilant Forever అనే నినాదముతో కామారెడ్డి జిల్లా పోలీసు శాఖ లోగోను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆవిష్కరించడం జరిగింది. అంటే కాకుండా లోగో అనుగుణముగా ప్రజలకు సేవలు చేయడం జరుగుతుంది అని తెలియజేశారు. DIAL-100. ఈ 6 నెలల కాలములో మొత్తం DIAL-100 కాల్స్ 22102 రాగా, వీటిలో 137 కేసులు నమోదు చేయగా మిగితావి సామరస్యముగా మరియు వివిద విధాలుగా పరిష్కారించడం జరిగినది. అదేవిధముగా %ణ×ూూ%-100 నుండి సమాచారం అందిన వెంటనే అతి తక్కువ సమయములోనే బాధితుల వద్దకు బ్ల్యూకోల్ట్, పెట్రోలింగ్ సిబ్బంది చేరుకునేల ప్రత్యేక చొరవ తీసుకోవడం జరుగుతుంది.

**2025- సంవత్సరము**

రానున్న 6 నెలల కాలములో నేరాలు తగ్గే విధముగా మరియు ప్రజలందరికీ పూర్తి శాంతి భద్రతలతో కూడిన సమాజాన్ని అంధించే విధముగా అవసరమగు అన్ని చర్యలు తీసుకుంటాము. ముందస్తు జాగ్రత్తలను ప్రజలకు ఎప్పటికప్పుడు మీడియా మరియు సోషల్ మీడియా ద్వారా ప్రజలందరికీ తెలియచేయడం జరుగుతుంది. ఇప్పటికే వర్షాలు వరదల దృష్ట్యా జరుగు ప్రమాదాల ముదస్తూ జాగ్రత్తలను ప్రజలందరికీ గుర్తుచేయడం జరిగింది.

## భూసేకరణ ప్రక్రియలో జాప్యానికి తావు ఉండొద్దు

**(మొదటి పేజి తరువాయి)**

జాతీయ రహదారులు, పరిశ్రమల స్థాపన తదితర వాటికి అవసరమైన భూసేకరణపై సంబంధిత అధికారులతో శాఖల వారీగా కలెక్టర్ మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఇదివరకటి సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలును సమీక్షించి, అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భూసేకరణపై ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తానని, ఎప్పటికప్పుడు ప్రగతి కనిపించేలా కృషి చేయాలని సూచించారు. బోధన్ - బాసర్ - భైంసా రోడ్డు నిర్మాణానికి సేకరించిన భూమికి సంబంధించిన చెల్లింపులు త్వరితగతిన జరిగేలా చూడాలన్నారు. 63వ నెంబర్ జాతీయ రహదారి విస్తరణ, అభివృద్ధి, జానకంపేట - బాసర రోడ్డు వెడల్పు, నిజామాబాద్ - నర్సీ రోడ్డు మార్గంలో అర్సపల్లి వద్ద ఆర్ యూ బీ నిర్మాణం, మేడ్చల్ నుండి ముధ్కేడ్ వరకు రైల్వే డబ్లింగ్, సిద్ధాపూర్ రిజర్వాయర్ నిర్మాణం తదితర పనులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. భూసేకరణ ప్రక్రియకు సంబంధించి రైతులతో సంప్రదింపులు జరుపుతూ, నష్టపరిహారం నిర్ణయంలో సానుకూల ధోరణిని అవలంభించాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తూ, భూసేకరణపై పెండింగ్ లో ఉన్న అప్పీల్ లను వేగంగా పరిష్కరించాలని అన్నారు. వారం అనంతరం భూసేకరణపై మళ్ళీ సమీక్ష చేస్తామని, స్పష్టమైన ప్రగతి కనిపించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నిజామాబాద్, ఆర్మూర్ ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, రాజాగౌడ్, ఎస్సారెస్పీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేందర్, కలెక్టరేట్ పర్యవేక్షకుడు భాస్కర్, రైల్వే, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, ఇరిగేషన్, టీజీఐఐసి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## తాడ్వాయి మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్

**(మొదటి పేజి తరువాయి)**

స్థానిక అంగన్వాడీ కేంద్రంలో సందర్శించి వారీ తో మాట్లాడారు. గర్భిణీ స్త్రీలతో మాట్లాడి వారికి అంగన్వాడీ కేంద్రం ద్వారా అందిస్తున్న పౌష్టికాహారం గురించి తెలుసుకొని చిన్నారులకు గర్భిణీ స్త్రీలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీ టీచర్ ను ఆదేశించారు. మండలంలోని స్థానిక మండల ప్రాథమిక పాఠశాలను సందర్శించి ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్ పంపించారు. ఈ సందర్భంగా వంటగదిని పరిశీలించి పరిసరాలను శుభ్రంగా ఉంచి మెనూ ప్రకారం నాన్యతగా మధ్యాహ్న భోజన అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఆదేశించారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవాయిపల్లి ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో చెట్లు కీలక పాత్ర వహిస్తాయని వనమోత్సవం కార్యక్రమం ద్వారా అందరూ మొక్కలు నాటాలని అన్నారు. భూభారతి చట్టం ప్రకారం ప్రతి దరఖాస్తులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు క్షేత్రస్థాయి పర్యటనలు బాగా మండలం సందర్శించారు దేవాయిపల్లి గ్రామంలో జరుగుతున్న భూభారత్ క్షేత్రస్థాయి విచారణను కలెక్టర్ పరిశీలించి ముబారక్ చట్టం ప్రకారం ప్రతి దరఖాస్తుల పరిశీలించి చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు ఎంపీడీవో సాజిద్ అలీ తాసిల్దార్ శ్వేత మండల విద్యాధికారి తదితరులు పాల్గొన్నారు.

## వివిధ జిల్లాల నుండి SERP సిబ్బంది బదిలీల ప్రక్రియ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలో సెర్ప్, డిఆర్డిఏ సిబ్బంది బదిలీలు ప్రక్రియ లో భాగంగా ఈరోజు నిజామాబాద్ నుండి ఇద్దరు డిపిఎంలు శ్రీనివాస్ మరియు సాయిలు , నిర్మల్ జిల్లా నుండి వచ్చిన శోభారాణి, సిద్దిపేట జిల్లా నుండి వచ్చిన రాజయ్య, కామారెడ్డి జిల్లాలో ఇదివరకు పనిచేస్తున్న సురేష్ కుమార్ లు జాయిన్ కావడం జరిగింది. అందరు డిపిఎంలను తీసుకొని డిఆర్డిఓ కలెక్టర్ దగ్గరికి తీసుకెళ్లి అందర్నీ పరిచయం చేయడం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా వచ్చిన డిపిఎంలు అన్ని అంశాల్లో మోడల్ గా ఉండాలని, అంకితభావంతో పనిచేయాలని నూతనంగా వచ్చిన డి.పి.యం లకు సూచించడం జరిగింది. ఇ కార్యక్రమంలో %ూాణ% మేడం, జిల్లా సమైక్య ప్రతినిధులు, ఏపీఎంలు, స్త్రీ నిధి సిబ్బంది మరియు జిల్లా యూనియన్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

**- ఏఐఎస్ఎఫ్ డిమాండ్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి కేంద్రంలో నారాయణ విద్యాసంస్థను తొలగించాలని అధిక ఫీజులు వసూలు చేస్తున్న నారాయణ విద్యాసంస్థల పైన విద్యాశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ చర్య తీసుకోవాలని. ఏఐ ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వర్షంలో సైతం గంట పాటు నారాయణ విద్య సంస్థ ముందు ధర్నా నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు నారాయణ విద్యా సంస్థ గతంలో వాణి విద్యాలయం ఉన్నటువంటి విద్యాసంస్థ నారాయణ విద్యాసంస్థకు ఎలాంటి అనుమతులు లేకుండా గత సంవత్సరం నుండి ఫిబ్రవరి నుండి ప్రచారం చేస్తున్న విద్యాశాఖ అధికారులు అనుమతులేదని పేపరు కు తెలియజేసిన నారాయణ విద్యాసంస్థ వారు ఇష్ట రాజ్యాంగ ఎలాంటి సౌకర్యం లేని ఆట స్థలము మరియు తల్లిదండ్రులకు వెళ్లడానికి దారి లేనటువంటి ఇరుకైన రోడ్డు ముందు బాగాన హైవే రోడ్డు స్టేషన్ ఉండగా విద్యాశాఖ అధికారులు ఇలా అనుమతించారని వారన్నారు నారాయణ విద్యాసంస్థలు లక్షలాది రూపాయలు మధ్యతరగతి ప్రజల నుండి పుస్తకాల నుండి నోట్ బుక్స్ నుండి ఫీజులు యూనిఫామ్ పెన్సిల్




లబ్బర్స్ లాంటివి కూడా వారే స్టేషనరీ పేరుతో దూరం ప్రాంతాల అమ్ముతున్నటువంటి పరిస్థితి కనబడుతుంది కార్పొరేట్ విద్యాసంస్థలు నారాయణ స్కూల్లో గుర్తింపును రద్దు చేయాలని నారాయణ యజమానియాలపైన చర్యలు తీసుకోవాలని అలాగే ఒక పక్క రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను కళాశాలలు బలోపేతం చేస్తున్నామని చెప్తూ ఇలాంటి కార్పొరేట్ విద్యాసంస్థలకు అనుమతులు ఇవ్వడం సరైంది కాదని వారు ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్నారని ఏఐ ఎస్ఎఫ్ నాయకులు అన్నారు. ఇప్పటికైనా విద్య చట్ట ప్రకారం కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యకు చట్టాన్ని జీవో నెంబర్ ను ఒకటి విద్యాసంస్థల్లో అమలు చేయాలని నారాయణ విద్య సమస్యలు ఎలాంటి ఫీజు బోర్డు లేకుండా ఫీజుల పట్టిక ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు ఎలాంటి ఫీజు పట్టిక లేకుండా వసూలు చేస్తున్నారని విద్యను వ్యాపారంగా చూస్తున్నారని కామారెడ్డి జిల్లా రైతులు బీడీ కార్మికులు మధ్యతరగతి నిరుపేద జిల్లా అని వారి తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి లక్ష రూపాయలు దోపిడీ చేస్తున్న నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని లేకుంటే భవిష్యత్తులో జరిగే ఉద్యమానికి స్థానిక డీఈఓ స్థానిక ఎంఈఓ లు బాధ్యత వహించాల్సిందిగా ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తుంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టి స్టేషన్ రోడ్డు ఉన్నందున పిల్లలకు ఇబ్బంది కలిగి పరిస్థితి ఉన్నందున వారిపై చర్య తీసుకోవాలని తెలియజేస్తా ఉన్నాం అట్లాగే రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలని విద్యను వ్యాపారంగా కాకుండా విద్య పేదలకు ఉన్నత వర్గానికి మధ్యతరగతి వారికి అందే విధంగా చూడాలని ఏఐఎస్ఎఫ్ గా తెలియజేస్తా ఉన్నాం. లేకుంటే నారాయణ విద్యాసంస్థ ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో జరిగే ఉద్యమానికి యజమాన్యం బాధ్యత వహించాలని వారన్నారు. ఈ భారీ ధర్నా కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కామారెడ్డి జిల్లా కన్వీనర్ పి శివప్రసాద్ ఏఐఎస్ఎఫ్ నాయకులు జిల్లా నాయకులు ఎల్ సంపత్ కుమార్ పి జస్వంత్ సనత్ రాజు ప్రవీణ్ నరేష్ ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్లకు సన్మానం

**సూర్య మోర్తాడ్**

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో గల ప్రభుత్వ 30 పడకల ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు డాక్టర్లను మంగళవారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించారు. వారి సేవలను కొనియాడుతూ, క్లబ్ సభ్యులు వైద్యులకు పూలమాలలు వేసి, శాలువలతో సత్కరించారు. అనంతరం క్లబ్ అధ్యక్షులు పబ్బ సంజీవ్ మాట్లాడుతూ మానవాళికి, వైద్యులు, చేస్తున్న సేవలను గుర్తించడానికి ప్రతి సంవత్సరం జూలై 1న వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. వైద్యులు పలు సవాళ్లను ఎదుర్కొంటూ, దేశాన్ని సురక్షితంగా ఉంచుతూ, ప్రజలను ఆరోగ్యంగా ఉంచడంలో వారి నిబద్ధత నిజంగా అసాధారణమైనదని అన్నారు. నిస్సందేహంగా వైద్యులు మన జీవితంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని అన్నారు. మనం భగవంతున్ని చూడలేకపోయినా భూమిపై మాత్రం డాక్టర్ అంటే మనకున్న రోగాన్ని నయం చేసి, సమాజంలో మంచిగా జీవించడానికి జీవితాన్ని ఇచ్చే దేవుడు లాంటి వారన్నారు. ఈరోజు ప్రత్యేకంగా దేశవ్యాప్తంగా మొత్తం వైద్య వృత్తికి నివాళులు అర్పిస్తారని తెలిపారు. డాక్టర్స్ డే అనేది వ్యక్తులు, కుటుంబాలు, సమాజం పై డాక్టర్స్ చూపే అద్భుతమైన ప్రభావాన్ని గుర్తు చేస్తుందన్నారు. వైద్యుల నైపుణ్యం, ఓర్పు, మనిషి జీవితాల్లో వెలుగును నింపుతుందన్నారు. కోవిడ్ సమయంలో వైద్యులు చేసిన సేవలు, త్యాగాలను, ఎప్పటికీ సమాజం మర్చిపోలేని సంఘటనగా అభివర్ణించారు. సన్మాన కార్యక్రమంలో




పాల్గొన్న డాక్టర్స్ సుజాత, ప్రవీణ్ కుమార్, వివేక్, లకు క్లబ్ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కుదురుపాక ప్రవీణ్ చందర్, కోశాధికారి నిమ్మ రాజన్న, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్స్ గోపిడి సత్యనారాయణ, మామిడాల మనోహర్, క్లబ్ సభ్యులు కడపటి రాజేశ్వర్, కొప్పుల రాజశేఖర్, భోగ ఆనంద్, చోక్కాయి గంగారెడ్డి, ఎలాల భూంరెడ్డి, భోగ లింబాద్రి, ముస్కు రమేష్, వాంకారి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా డాక్టర్లను సన్మానించిన సమాచార హక్కు చట్టం ప్రతినిధులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



నేడు జాతీయ వైద్యుల దినోత్సవ సందర్భంగా కామారెడ్డి పట్టణంలోని అఖిల ఆసుపత్రిలో ప్రముఖ వైద్యులు డాక్టర్ పుట్ట మల్లికార్జున్ మరియు డాక్టర్ పుట్ట భవాని గారిని సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ M. A. Saleem మరియు సభ్యులు వైద్యులను శాలువాతో సత్కరిం చి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమం లో తెలంగాణ జోనల్ అధ్యక్షులు పల్లి ప్రదీప్ కుమార్, లీగల్ సెల్ అధ్యక్షురాలు న్యాయవాది షబానా బేగం మరియు మహిళా అధ్యక్షురాలు సట్ల జమున మరియు కామారెడ్డి జిల్లా ప్రతినిధులు కట్లకుంట రామచందర్, అన్వర్ గౌరీ,, శ్రీకాంత్ (అభి )శ్రీనివాసరావు,, ఎం.వి భాస్కర్, శ్రీనివాస్, రాజు, న్యాయవాది నరసింహ చారి,మొహమ్మద్ జావిద్ పాల్గొన్నారు.

## అదనపు ఎంపీడీఓ గా మోహినుద్దీన్

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



ముప్కాల్ మండల కేంద్రము లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లోఎంపీఓ యం.డి గౌస్ మొహినుద్దీన్ మంగళ వారం నుండి మండల పరిషత్ అభివృద్ధి అధికారి గా అదనపు భాధ్యతలు స్వీకరించడం జరిగినది. ఈ సందర్భంగా రిటైర్డ్ ఎంపీడీఓ నరేష్ ఆనంద్ చేతుల మీదుగా గ్రామ కార్యదర్శుల సంఘం ,కార్యాలయ సిబ్బంది సన్మానించి స్వాగతించారు.

## ఫిట్నెస్ లేని బస్సులపై చర్యలు తీసుకోవాలి

**- బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు సిరివెసు సంతోష్**

**సూర్య బోధన్ రూరల్**



బోధన్‌లో నిబంధన లకు విరుద్ధంగా బస్సులను నడుపుతున్న ప్రైవేట్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బోధన్ RTO ఆఫీస్ లో MVI D. శ్రీనివాస్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సిరివెసు సంతోష్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా అనుభవం లేని డ్రైవర్ లు, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ లేకుండా, ఎమర్జెన్సీ డోర్ లు లేకుండా బస్సులను నడుపుతున్నారని, ఇలాంటి బస్సులను గుర్తించి వాటిని సీజ్ చేయాలనీ డిమాండ్ చేశారు. వేలల్లో ఫీజులు వసూలు చేస్తున్న,పరిమితి కి మించి విద్యార్థులను బస్సులలో తరలిస్తూ విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా బస్సులను నడుపుతున్న యాజమాన్యలపై చర్యలు తీసుకుంటామని MVI తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నేతలు నరేష్, గంగాధర్, సాయి కుమార్, రోహిత్ తదితరులు ఉన్నారు.

## జాతీయ స్థాయి హాకీ పోటీలకు గర్గుల్ విద్యార్థులు ఎంపిక

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ZPHS గర్గుల్ పాఠశాలకు చెందిన 9 వ తరగతి విద్యార్థులు వీణ, భవాని లు జూన్ నెల 25 నుండి 30 వరకు తెలంగాణ హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో జరిగిన కోచింగ్ క్యాంపులో పాల్గొని ప్రతిభ కనబరిచి, జాతీయస్థాయి సబ్ జూనియర్ గర్ల్స్ హాకీ క్రీడలు ఈనెల 3 నుంచి 8 వ తారీకు వరకు ఝూరండ్ రాష్ట్ర ంలో జరిగే పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు నోముల మధుసూదన్ రెడ్డి తెలియజేయడం జరిగింది, ఈ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య మరియు ఉపాధ్యా యులు, గ్రామ అభివృద్ధి కమిటీ, సర్పంచ్ విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు అభినందనలు తెలియజేయడం జరిగింది.

## డాక్టర్స్‌ను సన్మానించిన కృష్ణవేణి విద్యార్థులు

**సూర్య బాల్కొండ /ముప్కల్**



ముప్కాల్ మండల కేంద్రం లోని పలువురు ఆర్ ఎంపి లను డాక్టర్స్ డే దినోత్సవ సందర్భంగా కలిసి కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు ఘనం గా సన్మానించారు. ఆర్ఎంపీ డాక్టర్లతో పాటు ఎంబిబిఎస్ డాక్టర్ ని విద్యార్థులు సన్మానించారు.వారు ప్రజలకు సేవలకు ప్రజలకు 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ చికిత్స అందిస్తున్న ప్రతి ఒక్కరికి డాక్టర్స్ డే దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపల్ కోటా ప్రవీణ్, వైస్ ప్రిన్సిపాల్ చావన్ రాజేందర్. డైరెక్టర్లు నర్సయ్య. రాజేందర్ అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హున్సా గ్రామంలో ఘనంగా బోనాల పండుగ

**- డప్పు వాయిద్యాలతో అమ్మవార్లకు నైవేద్యం సమర్పణ**

**సూర్య బోధన్ రూరల్**



సాలూర మండలం హున్సా గ్రామంలో మంగళవారం ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలు బాగుండాలని గ్రామస్తులందరూ ఆరోగ్యంగా ఉండాలని గ్రామ దేవతలు పోచమ్మ, మహాలక్ష్మి దేవి లకు ప్రతి ఇంటి నుండి మహిళలు బోనాలు తీసి డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు నైవేద్యం బోనాలు సమర్పి ంచారు. ప్రతి ఏటా బోనాల పండుగను గ్రామస్తులు నిర్వహిస్తారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

**సూర్య బాల్కొండ**



బాల్కొండ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళ వారం పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. కిసాన్ నగర్ లోని లైన్స్ భవనం వద్ద మొక్కలు నాటారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఇద్దరు వైద్యులను, ఇద్దరు సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. లైన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చాకులింగం, సీనియర్ సభ్యులు జ్ఞాన సాగర్ రెడ్డి, దినేష్ పటేల్, నల్లూర్ జీవన్, వంశీ రెడ్డి, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు మనోహర్, సభ్యులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ సీనియర్ సభ్యుడు జీవన్ మాట్లాడుతూ తాము గ్రామాల్లో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

# 9న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె

## - టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏ. ప్రకాశ్




**సూర్య రాజంపేట**

జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఏ ప్రకాశ్ కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు. మంగళవారం రాజంపేట జీ పి కార్మికులు దగ్గర టి యు సి ఐ రాష్ట్ర కమిటీ ముద్రించిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ పరిశ్రమలను పరిరక్షించాలని, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, తదితర డిమాండ్ల సాధన కోసం జాతీయ కార్మిక సంఘాల తో పాటు, రాష్ట్ర కార్మిక సంఘాలు, వివిధ సంస్థలు, ఫెడరేషన్లు జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని, ఈ సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దేశంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి, కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నది అన్నారు. దానిలో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తుందని, ముందు తరాల కార్మిక వర్గం పోరాడి రక్త తర్పణ చేసి హక్కులు, చట్టాలు సాధిస్తే, నేడు కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాయడానికి పూనుకున్నది అన్నారు. బడా పారిశ్రామికవేత్తలకు వేల కోట్ల రూపాయలు రాయితీలు కల్పిస్తూ, డీజిల్, పెట్రోల్, గ్యాస్, నిత్యావసర సరుకుల తదితర ధరలను పెంచి సామాన్య ప్రజలపై మోయలేని భారాలు మోపుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్ట వలసిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందన్నారు. జులై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం అందరూ పాల్గొని కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పుకొట్టాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రాప్ అవుట్ విద్యార్థుల దృష్టి డిజిటల్ క్లాస్ ల వైఫ్ మళ్లించే షార్ట్ ఫిలిం అద్భుతం

## -జిల్లా విద్యాధికారి రాజు

**సూర్య,లింగంపేట్**



-డ్రాప్ అవుట్ విద్యార్థుల దృష్టి డిజిటల్ క్లాస్ ల వైఫ్ మళ్లించే విధంగా తీసిన షార్ట్ ఫిలిం బాగుందని జిల్లా విద్యాధికారి రాజు అన్నారు. మంగళవారం ఆయన లింగంపేట్ మండలంలోని శెట్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయ బృందం తీసిన షార్ట్ ఫిలింను ప్రారంభించి తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించేందుకు ఉపాధ్యాయులు చేసిన వినూత్న ప్రయత్నం షార్ట్ ఫిలిం విద్యార్థుల దృష్టి మళ్లిస్తుందని అన్నారు. అసిస్టెడ్ లాంగ్వేజ్ అండ్ మ్యాథ్స్ లర్నింగ్ ఫండమెంటల్ లిటరసీ న్యూమరికల్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పైన షార్ట్ ఫిలిం లాంటి ప్రోగ్రాములు పాఠశాలలో నిర్వహించడం చాలా అద్భుతంగా ఉందని అన్నారు. షార్ట్ ఫిలింతో డ్రాప్ అవుట్ స్టూడెంట్స్ ను తగ్గించి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలకు వైపు మళ్లించే విధంగా తీసిన ఈ షార్ట్ ఫిలిమ్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు సంఖ్య పెంచే ందుకు ఉపయోగపడుతుందని సంతృప్తి వ్యక్తం చేశారు. షార్ట్ ఫిలింలో నటించిన విద్యార్థుల నటన ఎంతో బాగుందని పేర్కొన్నారు. షార్ట్ ఫిలిం ఆలోచన చేసిన జడ్పిహెచ్ఎస్ శెట్పల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వసుధ మేడంను, ఉపాధ్యాయ బృందాన్ని అభినంది ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ వేణు శర్మ,ఎక్సెల్ స్టేట్ రిసోర్స్ పర్సన్ అఖిల్, మండల విద్యాధికారి షౌకత్, తాడ్వాయి మండల విద్యాధికారి రామస్వామి, నిజాంబాద్ జిల్లా మాక్లూర్ మండల విద్యాధికారి సత్యనారాయణ, ఎర్ర పహాడ్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుడు సంగారెడ్డి,లింగంపేట్ మండలం గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు, శేషయ్య, మదన్మోహన్, నాగరాజు, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం ఫణి కుమార్ రాజు, రాజేందర్, నాంపల్లి, రాజిరెడ్డి,శ్యామల,ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సందీప్,పిఆర్టియు అధ్యక్షుడు రవీందర్ శర్మ,స్టేట్ వైస్ ప్రెసిడెంట్ రజినీకాంత్, ఎస్సీ,ఎస్టీ యూనియన్ అధ్యక్షులు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి సర్దార్,పాఠశాల సిబ్బంది రవి,హరి కిషన్,రజిత,మంగమ్మ,ప్రదీప్, ప్రవీణ్, సంతోష్,రాజేష్,రాములు,అనురాధ,సీఆర్పీ పడమటి రాజు పాల్గొన్నారు.

# ఈనెల 4న హైదరాబాదులో భారీ బహిరంగ సభ

## గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో ఏఐసిసి అధ్యక్షుడు భేటీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు తేదీ 4-7-2025 శుక్రవారం రోజున మధ్యాహ్నం 3 గంటలకు హైదరా బాదు లాల్ బహదూర్ స్టేడియంలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖార్గే గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల తో పాటు కాంగ్రెస్ పార్టీ మరియూ అనుబంధ సంస్థల నాయకుల ను కార్యకర్తలను ఉద్దేశించి గొప్ప బహిరంగ సభ ఏర్పాటు చేయనైనది గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి వర్గ సభ్యులు పార్లమెంట్ సభ్యులు శాసనసభ్యులు పాల్గొంటారు. సమావే శానికి ప్రతి నియోజకవర్గం నుండి సుమారు 600 మంది కాంగ్రెస్ పార్టీ మరియు అనుబంధ సంస్థ లనాయ కులు మరియు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయా లని కోరుచున్నా ము. లికామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ తెలిపారు పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీని వాస్ , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్, పంపరి లక్ష్మన్, రాజగౌడ్, లక్కపత్ని గంగాధర్, పడిహార్ కిరణ్ కుమార్, సుధాకర్ వున్నారు.

# జిల్లా మెడికల్ ఆఫీసర్ ను కలిసిన కామారెడ్డి జిల్లా ల్యాబ్ అసోసియేషన్ సభ్యులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



డాక్టర్స్ డే సందర్భంగా కామారెడ్డి ల్యాబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్ ని కలిసి డాక్టర్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితుల్లో డాక్టర్లు ఎలా ముఖ్యమో ల్యాబ్ టెక్నీషియన్లు కూడా అంతే ముఖ్యం అలాగే ప్రజలకి నాన్యమైన పరీక్షలు చెసి మంచి సేవలు అందించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కందాడి సాయి రెడ్డి ,ఉపాధ్యక్షుడు ఆకుతోట శ్రీధర్.ప్రధాన కార్యదర్శి బల్ల సంతోష్,క్యాషియర్ కుటుబుద్దీన్ ,రజిత , నగేష్ మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లోకల్ బాడీ అదనపు కలెక్టర్ పాఠశాలల ఆకస్మిక తనిఖీ

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలంలోనీ కస్తూరిబా పాఠశాల, ఎంపీయూ పీఎస్ నాగపూ ర్ పాఠశాలల తో పాటు నాగపూర్ లో అంగన్వా డి పాఠశాలను అడిషన ల్ కలెక్టర్ లోకల్ బాడీ అంకిత్ ఆకస్మికంగా సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా వారు పాఠశాల పరిసరాలను, మధ్యాహ్న భోజనం మరియు యూనిఫామ్స్ టెక్స్ట్ బుక్స్ నోట్ బుక్స్ మరి విద్యార్థుల యొక్క అకాడమీ స్టాండర్డ్స్ ని పరిశీలించడం జరిగింది. ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ప్రతి నెల ఇద్దరు ఐఏఎస్ అధికారులు, కలెక్టర్ ,అడిషనల్ కలెక్టర్ సందర్శించే అవకాశం ఉంది తెలిపారు , కస్తూరిబా పాఠశాలలో యూనిఫామ్ ని ఇప్పటినుండి రోజు అందించాలని కోరారు. మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం వడ్డించాలని, సూచించారు, మరో సారీ వచ్చినప్పుడు, మెనూ ప్రకారం వడ్డించాలని ఏజెన్సీ కి హెచ్చరించారు, సంబంధిత ప్రధానోపాధ్యాయులు కూడా మానిటరింగ్ చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక మండల అభివృద్ధి అధికారి విజయ భాస్కర్ రెడ్డి, మండల తహసీల్దారు శ్రీధర్, మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్, మండల పంచాయతీ అధికారి గంగామోహన్, కస్తూరిబా పాఠశాల ప్రత్యేక అధికారి భవాని, ఎంపి యు పి ఎస్ నాగపూర్ ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్ పాల్గొన్నారు.

# బిజెపి తెలంగాణ నూతన రాష్ట్ర అధ్యక్షుని కలిసిన బోధన్ బిజెపి నాయకులు

**సూర్య బోధన్ రూరల్**



నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గానికి చెందిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడ్లూరి శ్రీనివాస్, మరియు బిజెపి సీనియర్ నాయకులు నరసింహా రెడ్డి, అశోక్ గౌడ్, రంగారావు, దామోదర్ లు మంగళవారం హైదరాబాదులో నూతనంగా రాష్ట్ర బిజెపి అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టిన రామ్ చందర్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు.

# అయోధ్య స్ఫూర్తితో రామాలయాన్ని నిర్మిస్తాం

## - జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

**సూర్య- బిక్కనూర్**



అయోధ్య రామాలయ స్ఫూర్తితో మండలంలోని రామేశ్వర్ పల్లిలో నూతనంగా రామాలయాన్ని నిర్మిస్తున్నామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. మంగళవారం రామాలయ నిర్మాణానికి పలువురు దాతలు విరాళాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయాన్ని కళాకారులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దనున్నట్లు, ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు దాతలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మద్ది సూర్యకాంతరెడ్డి, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు

# వైద్యవృత్తి ఎంతో పవిత్రమైంది

**సూర్య- బిక్కనూర్**



వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పురం రాజమౌళి చెప్పారు. మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మండల వైద్యురాలు హేమీమా, ఇతర వైద్య సిబ్బందిని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో లక్షలాదిమంది ప్రాణాలను తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కాపాడారని, అందులో తాను కూడా ఉన్నానని, వైద్యుల పర్యవేక్షణలో ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యులు వెంకటేశ్వర్లు, ఆరోగ్య విస్తున్న అధికారి వెంకటరమణ, వైద్యులు, ఆరోగ్య సిబ్బంది,ఆర్యవైశ్య సంఘ సభ్యులు కోడి ప్యాక ఆంజనేయులు, పబ్బ కిరణ్, కృష్ణమూర్తి ఉన్నారు

# వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలి

**సూర్య రెంజల్** :



వర్షాకాలంలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఇబ్బందులు కలకుండా చర్యలు చేపట్టాలని బోధన్ డిఎల్పిఓ నాగరాజు సూచించారు. రెంజల్ మండలంలోని తాడి బిలోలి గ్రామపంచాయతీ పరిధిలోగల నర్సరీ ని మరియు పంచాయతీ కార్యాలయంలో గల రికార్డులను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సానిటేషన్, మంచినీటి సరఫరా, విధి దీపాల లోటుపాట్లు లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. పంచాయతీ టాక్సును వసూలు చేసి అభివృద్ధి పనులకు కేటాయించాలన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ గౌడ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**సూర్య రెంజల్**



మండలంలోని గోదావరి నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తహసిల్దార్ శ్రావణ్ కుమార్, ఎస్సై చంద్రమోహన్ లు సూచించారు. మంగళవారం రెంజల్ మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి నదిలోకి మహారాష్ట్రలోని ఎగవ ప్రాంతమైనటువంటి బాబ్లీ ప్రాజెక్ట్ గేట్లను ఎత్తివేయడంతో గోదావరిలోకి భారీ ఎత్తున వరద నీరు చేరుకోవడం జరిగిందని అధికారులు తెలిపారు. గోదావరి నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు వేటకు వెళ్ళవద్దని,పశువుల కాపరులు నది ప్రాంతం వైపు వెళ్ళవద్దని సూచించారు. వీరి వెంట మండల ఎంపీఓ రఫీ అహ్మద్, పంచాయతీ కార్యదర్శి నవీన్, కారోబార్ సాజిత్, సిబ్బంది తదితరులు ఉన్నారు.


# పసుపు రైతుల కల ఎక్కడ నెరవేరింది... అమిత్ షా ...?

**- కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి**

**- ఈ నెల 4న ఎల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి పెద్ద ఎత్తున తరలి రావాలి**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

గత నెల 29వ తేదీన పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి అమిత్ షా పసుపు రైతుల కల నెరవేరిందని సభలో అన్న విషయం తెలిసిందే. నిజామాబాద్ జిల్లా, జగిత్యాల జిల్లా పసుపు రైతుల కల ఇక్కడ నెరవేరిందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అమిత్ షా ను కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో అన్నారు. పసుపు మూడు కార్యాలయాన్ని ఇప్పటికే మూడుసార్లు ప్రారంభించారని, పసుపు రైతులకు బీజేపీ ప్రభుత్వం ఏం చేసిందని అన్నారు. ఇంతవరకు పసుపు బోర్డు లో కార్యవర్గం లేదని ఎద్దేవా చేశారు. గతంలో పసుపు రైతులు ఉద్యమాలు చేస్తే ఇప్పటివరకు వారి పైన కేసులు ఉన్నాయని అన్నారు. పసుపు రైతుల పైన ఉన్న కేసులను కేంద్రం ఎందుకు కొట్టేయలేదని అన్నారు. నిజామాబాద్ జిల్లాకు పసుపు బోర్డు పేరు పైన అమిత్ షా రావడం స్థానిక సంస్థల స్టంటేనని



నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. పసుపు రైతులను మభ్యపెట్టే ప్రయత్నం బిజెపి చేస్తుందని, నిజామాబాద్ జిల్లా పసుపు రైతులు బిజెపి చెప్పే మాయ మాటలు నమ్మరని అన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ స్థాయి సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ముఖ్య అతిథి హాజరై ఈ సందర్భంగా మాట్లాడినారు. ఈ నెల 4న జరిగే కాంగ్రెస్ పార్టీ విస్తృస్థాయి సమావేశానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ కార్గే వస్తున్నారని, పార్లమెంట్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎల్బీ స్టేడియంలో జరిగే సమావేశానికి భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అన్ని విభాగాల అనుబంధ సంస్థల అధ్యక్షులు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు సమావేశానికి హాజరుకావాలని అన్నారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథి జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్ ,బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ వెంకట్, ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు, డిసిసి అధ్యక్షులు మోహన్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విస్తృత తనిఖీలు నిర్వహించిన కలెక్టర్

**-రేషన్ షాపును సందర్శించి సన్నబియ్యం పంపిణీపై ఆరా - భూభారతి దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియ పరిశీలన**

**-ఎరువుల పంపిణీ కేంద్రం తనిఖీ -పశు వైద్యశాల సందర్శన**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండల కేంద్రంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం విస్తృత స్థాయిలో ఆకస్మిక తనిఖీలు జరిపారు. తహశీల్ కార్యాలయంతో పాటు రేషన్ షాపు, ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. స్థానికంగా గల గ్రామీణ పశు వైద్యశాలను సందర్శించి పనితీరును పరిశీలించారు. ముందుగా తహశీల్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ భూభారతి రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 3480 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ వెంకట్ రావు తెలుపగా, దరఖాస్తుదారులకు రసీదులు అందించారా అని కలెక్టర్ ఆరా తీశారు. వచ్చిన అర్జీలను ఆయా కేటగిరీల వారీగా విభజిస్తూ ఆన్లైన్ లో వెంటదివెంట అప్లోడ్ చేయాలని ఆదేశించారు. అనంతరం ఇందల్వాయి లోని 12 నెంబర్ రేషన్ దుకాణాన్ని



కలెక్టర్ తనిఖీ చేశారు. లబ్దిదారులకు మూడు నెలలకు సంబంధించి ఒకేసారి అందించిన సన్న బియ్యం పంపిణీ పూర్తి స్థాయిలో జరిగిందా అని డీలర్ ను ప్రశ్నించారు. జూన్ నెలాఖరు నాటితోనే పంపిణీని పూర్తి చేశామని తెలుపగా, కలెక్టర్ రికార్డులలో వివరాలను పరిశీలించారు. అక్కడి నుండి కలెక్టర్ స్థానికంగా గల ఎరువుల పంపిణీ కేంద్రానికి చేరుకొని, ఎరువుల స్టాక్ ను పరిశీలించారు. ఎరువుల కొనుగోలు కోసం వచ్చిన రైతులను కలెక్టర్ పలకరించి, అవసరమైన ఎరువులు సక్రమంగానే అందుతున్నాయా అని ఆరా తీశారు. ఎరువుల సరఫరా సంతృప్తికరంగా ఉందని రైతులు తెలుపగా, జిల్లాలో యూరియా సహా ఇతర అన్ని ఎరువుల నిల్వలు సరిపడా అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ భరోసా కల్పించారు. ప్రస్తుత అవసరాలకు సరిపడా ఎరువులను మాత్రమే కొనుగోలు చేయాలని, ముందస్తుగానే ఎక్కువ నిలువలను సమకూర్చుకోవాలనే ఆదుర్దా వద్దని హితవు పలికారు. ప్రస్తుత వానాకాలం సీజన్ పంటల సాగుకు అవసరమైన ఎరువులను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచుతున్నామని అన్నారు. అక్కడి నుండి కలెక్టర్ గ్రామీణ పశు వైద్యశాలను సందర్శించారు. అవసాన దశలో ఉన్న భవనాన్ని గమనించి, అవసరమైన మరమ్మతులు చేయించాలని డాక్టర్ గంగా ప్రసాద్ కు సూచించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు ఉన్నారు.

## మహిళ సంఘాల అభివృద్ధి కోసం కృషి చేయాలి

**-జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్**

**సూర్య,లింగంపేట్**



మహిళా సంఘాల అభివృద్ధి కోసం కృషి చేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ అన్నారు.ఆయన మంగళవారం లింగంపేట్ మండల కేంద్రంలోని ఇందిర క్రాంతి భవనంలో గ్రామ సంఘాలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ ఆదాయ అభివృద్ధి మార్గాలను ఏర్పరచాలన్నారు.అనంతరం అడిషనల్ డిఆర్డిఓ విజయలక్ష్మి,డిపిఎం శ్రీనివాస్ మహిళా సంఘాల శిక్షణను ఉద్దేశించి ప్రసంగించి మండలంలోని మహిళా సంఘాల నిర్వహణ తీరు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ అధ్యక్షులు సులోచన,శిక్షకులు సంగీత,పుష్ప,లత, ఏపిఎం చామంతుల శ్రీనివాస్,స్త్రీనిధి ఆర్ఎం కిరణ్ కుమార్,స్త్రీనిధి మేనేజర్ అమల,సీసీలు,అకౌంటెంట్ నరేందర్,ఐకిపి సిబ్బంది రవి పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీవో

**- ప్రభాకర్ చారి**

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండలంలోని బొల్లారం గ్రామంలో 13 మంది లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రభాకర్ చారి గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రభాకర్ చారి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారులు వారం రోజుల్లో బేస్మెంట్ లెవెల్ నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. బొల్లారం గ్రామంలో 13 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించారని అందులో 10 బిస్మెట్ లెవెల్లో ఉన్నాయని తెలిపినారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చేపడుతున్నందుకు ఏమైనా సమస్యలుటే తమకు తెలిపాలని సూచించారు. ఇందుకోసం మూడు దశలను బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.ఎంపీడీవో వెంట గ్రామ కార్యదర్శి సంతోష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## ప్రాణదాతలకు సన్మానం

**సూర్య -బాన్సువాడరూరల్**



వైద్యుల దినోత్సవ సందర్భంగా ప్రాణ దాతల సేవలను కొనియాడుతూ పలువురు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మంగళవారం బాన్సువాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాన్సువాడ పట్టణంలోని పలువురు డాక్టర్లనుఘనంగా సన్మానించారు. వైద్యులు రాజశేఖర్ దంపతులు బాలాజీ హాస్పిటల్స్ వైద్యులు సంతోష్ రెడ్డి దంపతులు, అన్విత హాస్పిటల్స్ వైద్యులు అచ్చుకట్ల జీవన్ దంపతులతో పాటు వైద్యులుఅంజిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లైన్స్ అధ్యక్షులు బెజగం వెంకటరమణ మాట్లాడుతు డాక్టర్స్ అంటే కనపడే దేవుళ్ళనివారిని సన్మానించడం ప్రతి ఒక్కరు బాధ్యత అన్నారు. వారిని సన్మానించడం ఎనలేని సంతోషం ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో లయన్స్ అంజిరెడ్డి, బునేకర్ ప్రకాష్,గణేష్ ,ఖలీద్ పాల్గొన్నారు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షున్ని సన్మానించిన ఆర్మూర్ ఎమ్మెల్యే

**ఆర్మూర్ ప్రతినిధి సూర్య.**



బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన రామచంద్రరావు ను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాదులో జరిగిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే రోజుల్లో నూతన అధ్యక్షుని ఆధ్వర్యంలో బిజెపి మరింత బలోపేతం అవుతుందని ఆకాంక్షించారు. అదేవిధంగా త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందన్నారు. రాష్ట్రంలోని ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

## ఆర్మూర్ ఏ టి ఓ గా బాధ్యతలు స్వీకారం

**ఆర్మూర్ ప్రతినిధి సూర్య.**



ఆర్మూర్ సబ్ డివిజన్ ట్రెజరీ కార్యాలయం ఏ టి ఓ గా మొహమ్మద్ తాజుద్దీన్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆర్మూర్ అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ గా బాధ్యతలు తీసుకున్న అనంతరం ఆయన మాట్లాడారు. ఉద్యోగ వీధుల్లో భాగంగా వివిధ హెూదాల్లో బాధ్యతలు నిర్వహించినట్లు చెప్పారు. కామారెడ్డి నిజామాబాద్ జిల్లాలలో పనిచేసిన సందర్భాలు ఉన్నాయి అన్నారు. ఎల్లారెడ్డి సబ్ ట్రెజరీ కార్యాలయంలో క్యాషియర్, జూనియర్ అసిస్టెంట్ గా, నిజామాబాద్ జిల్లా ట్రెజరీ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా 8 సంవత్సరాలు పని చేసినట్లు ఆయన తెలిపారు. ఆర్మూర్ ఏ టి ఓ పనిచేసిన రాములు నుండి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల కార్యాలయం సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణం నిలిపివేత

**సూర్య రెంజల్**



మండలంలోని కిసాన్ తండాలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం చేపడుతున్న పనులను నిలిపివేత. వివరాల్లోకి వెళితే బాధితురాలు ఆవేదనను వ్యక్తం చేసి మాట్లాడుతూ... కిసాన్ తాండ పంచాయతీ పరిధిలో గల తమ ఇంటి నిర్మాణం చేపడుతున్న సమయంలో పక్క గ్రామం అయినటువంటి ఫతేనగర్ కు చెందిన కొందరు వ్యక్తులు తమ ఇంటి నిర్మాణం నిలిపివేయాలంటూ అధికారులకు ఫిర్యాదు చేశారని బాధితురాలు తెలిపింది. ఇరు గ్రామాల సరిహద్దు ప్రాంతం కావడంతో తమకు ఇంటి నిర్మాణం చేసుకోకుండా అధికారులు నిలిపివేయడం జరిగిందని, అధికారులు రెండు మూడు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని తెలిపారని ఇప్పటివరకు సమస్యను పరిష్కరించటం లేదంటూ బాధితురాలు ఆవేదనను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారురాలు, తాండ ప్రజలు ఉన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

## -రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ -జిల్లా కలెక్టర్ తో భేటీ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**




మైనారిటీల అభ్యున్నతిని కాంక్షిస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర మైనార్టీస్ కమిషన్ చైర్మన్ తారిఖ్ అన్సారీ సూచించారు. మంగళవారం ఆయన నిజామాబాద్ నగరానికి విచ్చేసిన సందర్భంగా అధికారులు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. స్థానిక రోడ్లు - భవనాల శాఖ అతిథి గృహంలో ఆయన కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డితో పాటు ఇతర జిల్లా అధికారులతో భేటీ అయ్యారు. జిల్లాలో మైనారిటీ వర్గాల స్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. మైనారిటీల కోసం ఉద్దేశించిన సంక్షేమ, అభివృద్ధి పథకాల గరించి అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఛైర్మన్ తారిఖ్ అన్సారీ అధికారులకు సూచించారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్న తోడ్పాటును అర్హులైన మైనార్టీ మహిళలు వినియోగించుకునేలా చొరవ చూపాలని కోరారు. విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో మైనారిటీ వర్గాల కు సరైన ప్రాతినిధ్యం లభించేలా జిల్లా యంత్రాంగం తరపున ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ ను కోరారు. మైనారిటీలపై దాడులు జరిగిన సందర్భాలలో పోలీస్ అధికారులు సత్వరమే స్పందించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయా ప్రాం తాల్లో ముస్లిం స్మశాన వాటికలకు అవసరమైన స్థలాన్ని కేటాయించాలని, మైనార్టీలు నివసిస్తున్న ప్రాంతాలలో తగు సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ, నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. మైనార్టీ విద్యా సంస్థలలో సదుపాయాలు మెరుగుపరుస్తూ, నాణ్యమైన విద్యా బోధన జరిగేలా చూడాలన్నారు. మైనార్టీలు వివక్షకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మైనార్టీల అభ్యున్నతి కోసం ప్రభుత్వ పరంగా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆయా కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలయ్యేలా పర్యవేక్షణ జరుపుతున్నామని కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. అనంతరం మైనారిటీ వర్గాల నుంచి కమిషన్ ఛైర్మన్ వివిధ సమస్యలపై విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ భేటీలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలి

### - జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క

**సూర్య- బిక్కనూర్**



కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క సూచించారు. మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుపారి భీమ్ రెడ్డి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిస్థితులను మంత్రికి వివరించారు. మండలంలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, పార్లమెంట్ సభ్యుడు సురేష్ షెట్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, యూత్ అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్, కామారెడ్డి మాజీ వైస్ ఎంపీపీ ఉరుదొండ నరేష్ తదితరులు ఉన్నారు

## బాబ్లీ గేట్ల ఎత్తి వేత్త... గోదావరిలోకి భారీగా వరద నీరు

**సూర్య రెంజల్**



తెలంగాణ- మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో ఉన్నటువంటి బాబ్లీ గేట్లను ఇరు రాష్ట్రాల ఒప్పందాల మేరకు గేట్లను ఎత్తివేయడంతో రెంజల్ మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరిలోకి భారీ ఎత్తున వరద నీరు చేరుకుంది. మంగళవారం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జూలై 1 నుండి అక్టోబర్ 28 వరకు ఇరు రాష్ట్రాల ఇరిగేషన్ శాఖ అధికారుల సమక్షంలో బాబ్లీ గేట్లను ఎత్తివేసి దిగువ ప్రాంతమైనటువంటి తెలంగాణలోకి వరద నీరును విడుదల చేశారు. కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి వద్ద వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తూ, దిగువ ప్రాంతమైనటువంటి శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులోకి వరద నీరు చేరుకుంటుంది.ఎస్సారెస్పీ లోకి భారీ ఎత్తున వరద నీరు రావడంతో రైతుల్లో ఆనందం వ్యక్తం చేశారు.

## జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ ఫరీదా బేగం కు సన్మానం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని వి.ఆర్.కె జూనియర్ మరియు ఒకేష నల్ కళాశాల, కామారెడ్డి రక్తదాతల సమూహం ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ ఫరీదా బేగం ను సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆర్కె విద్యాసంస్థల సీఈవో డాక్టర్ జైపాల్ రెడ్డి, కామారెడ్డి రక్తదాతల దాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రపంచంలో డాక్టర్లు కు మాత్రమే భగవంతుని తరువాత భగవంతుని స్థానాన్ని ఇవ్వడం జరిగిందని,ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడుతూ ఆదర్శంగా నిలుస్తున్న వైద్యుల సేవలు వెలకట్టలేనివని అన్నారు. కరోనా వ్యాధి సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడడం కోసం ప్రయత్నించి కొందరు డాక్టర్లు కరోనా వ్యాధికి బలి కావడం జరిగి ందని వారి సేవలు చిరస్థాయిలో నిలిచిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ ఫరీదా బేగం మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండే ఉన్నత స్థాయి లక్ష్యాలను నిర్దేశించుకోవాలని దానిని సాధించడం కోసం సరియైన ప్రణాళిక,దృఢ సంకల్పం, కష్టపడే స్వభావం ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాన్ని అయినా అధిరోహించవచ్చునని సూచిం చారు.డాక్టర్ వృత్తిలోకి రావాలనుకునే విద్యార్థులు ఇప్పటినుండి సహనం, ఓపిక కష్టపడే తత్వాన్ని పెంపొందించుకోవాలని అప్పుడే విజయాన్ని సాధించగలుగుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శంకర్,డీన్ నవీన్ కుమార్,అధ్యాపకులు ప్రసన్న, శ్రీవాణి, సంజ్యోతి, శ్రీనివాస్, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## మంత్రి సీతక్కను కలిసిన సీనియర్ నాయకులు



**సూర్య- బిక్కనూర్**

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్కను, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీని, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఇన్చార్జి మంత్రిగా తొలిసారి నిజామాబాదుకు వెళుతున్న సీతక్కను కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, అదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్యాల సుదర్శన్ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు

## చదువు పైన ప్రత్యేక దృష్టి సారించాలి

### - ఎల్లారెడ్డి డిఎల్ పీవో సురేందర్

**సూర్య, నాగిరెడ్డిపేట్**



విద్యార్థులు చదువు పైన ప్రత్యేక దృష్టి సారించి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎల్లారెడ్డి డిఎల్ పీవో సురేందర్ అన్నారు. నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ప్రస్తుత విద్యా సంవత్సరంలో కొత్తగా 6 వ తరగతి లో అడ్మిషన్లు పొందిన నూతన విద్యార్థులకు మంగళవారం పాఠశాలలో " స్వాగత్ " అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డి డిఎల్ పీవో సురేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంతో కష్టపడి వారిని చదివిస్తారని విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను వమ్ము చేయ కుండా చదువు పైన దృష్టి సారించి బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగా లని ఆయన విద్యార్థులను కోరారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్ మాట్లాడుతూ ఈ మోడల్ స్కూల్ విద్యార్థులకు ఉత్తమమైన విద్యాబోధనను అందిస్తూ, ఉత్తమ ఫలితాలు సాధించి రాష్ట్రంలోనే నాగిరెడ్డిపేట్ మోడల్ స్కూల్ ను ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు.ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలో ఆరవ తరగతిలో 95 మంది విద్యార్థులు కొత్తగా అడ్మిషన్లు తీసుకున్నట్టు ఆయన తెలిపారు. ప్రస్తుతం మోడల్ స్కూల్లో ఆరవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు 670 మంది విద్యా ర్థులు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల సంస్కృతిక కార్యక్ర మాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ చారి, మండల విద్యాధికారి భాస్కర్ రెడ్డి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాంప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## కంజర పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య - మోపాల్**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని పాలనధికారి వినయ్ కృష్ణ రెడ్డి అన్నారు. మోపాల్ మండలం లోని కంజర జడ్పిఎచ్ఎస్ ను ఆయన తనిఖీ చేశారు. విశాలమైన మైదానం ఉన్న బడికి ప్రహరీ ఎందుకు నిర్మించాలేదని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను సంబంధించి పూర్తి వివరాలు సమర్పించాలని పీఆర్ ఏఈ శ్రవణ్ కుమార్ ను ఆదేశించారు. విద్యార్థుల హాజరు గత ఏడాది ఉత్తీర్ణత వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో డీఈహా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

**సూర్య- బిక్కనూర్**



ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని, మండల వైద్యాధికారి హేమీమా చెప్పారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఆశా డేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని ఆశా కార్యకర్తలు తమ పరిధిలో మంగళవారం, శుక్రవారం లార్వా సర్వే నిర్వహించాలని సూచించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలు ప్రసవం అయ్యే విధంగా గర్భిణీలకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ, ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న యూత్ ఫర్ యూనిటీ సభ్యులు



**సూర్య- బిక్కనూర్**

మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన శేఖర్ అనే యువకుడు ఇటీవల సిరిసిల్ల జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకొని, మృతుని కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో గ్రామానికి చెందిన యూత్ ఫర్ యూనిటీ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. మంగళవారం బాధిత కుటుంబానికి 24 వేల 200 రూపాయల నగదు, 25 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు యూత్ ఫర్ యూనిటీ సభ్యులను అభినందించారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావుకి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ధన్ పాల్

**సూర్య ఇందూర్:**

భారతీయ జనతా పార్టీ వేద కన్వెన్షన్ లో నిర్వహించిన రాష్ట్ర అధ్యక్షులు, జాతీయ కౌన్సిల్ సభ్యుల ఎన్నిక వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా నారపరాజు రామచందర్ రావు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఇందూర్ లిఅర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ లి శాలువతో సత్కారించి,పుష్పగుచ్ఛం అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే



మాట్లాడుతూ, " రామచందర్ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నాయకులని. పార్టీ శ్రేణులను సమన్వయం చేయడంలో అనుభవం కలిగిన నేతని అన్నారు. రామచందర్ నాయకత్వంలో తెలంగాణలో బీజేపీ మరింత బలపడుతుందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అధిక సీట్లు సాధించడం ఖాయం అని ధీమా వ్యక్తం చేసారు. రామచందర్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడే దిశగా పార్టీ ముందుకు సాగుతుందనే విశ్వాసం ఉందని" అన్నారు. కేంద్రప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లే బాధ్యతను నూతన అధ్యక్షుడు విజయవంతంగా నెరవేరుస్తారని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆర్ఎఫ్‌సిఎల్ యూనిట్ హెడ్‌గా రాజీవ్ ఖుల్బే


**సూర్య-గోదావరిఖని:**



రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్) యూనిట్ హెడ్‌గా రాజీవ్ ఖుల్బే అధికారికంగా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. హార్కోర్ట్ బట్లర్ టెక్నలాజికల్ ఇన్స్టిట్యూట్ (హెచ్.బి.టి.ఐ) కాన్పూర్ నుండి బీటెక్ (కెమికల్ టెక్నాలజీ), ఐజిఎన్ఓయూ, న్యూఢిల్లీ నుండి ఎంబిఏ (హ్యూమన్ రిసోర్సెస్) పూర్తి చేసిన ఖుల్బే మూడు దశాబ్దాలకుపైగా ఎరువుల రంగంలో పనిచేసిన విశిష్టమైన అనుభవం ఉంది. తన కెరీర్‌ను 1988లో నేషనల్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (ఎన్ఎఫ్ఎల్) లో మేనేజ్మెంట్ ట్రైనీగా ప్రారంభించారు. అప్పటి నుంచి ఉత్పత్తి, సాంకేతిక సేవలు, మానవ వనరుల శాఖలలో అనేక నాయకత్వ పదవులను అధిరోహించి సమర్థవంతంగా వాటిని పూర్తి చేశారు. సంక్లిష్టమైన ప్లాంట్ ఆపరేషన్లు, ప్రజా కేంద్రిత అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో ఖుల్బే అనుభవం ఆర్ఎఫ్‌సిఎల్ కు వ్యూహాత్మక నాయకత్వం, ఆపరేషనల్ అభివృద్ధిని తీసుకరావడంలో కీలకంగా వ్యవహరించనున్నారు. ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగులు, అధికారులు యూనిట్ హెడ్ గా రాజీవ్ ఖుల్బే బాధ్యతలు స్వీకరించడాన్ని హర్షపూర్వకంగా స్వాగతిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఖుల్బే నాయకత్వంలో ఆర్ఎఫ్‌సిఎల్ మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించే అవకాశాలు ఉన్నాయి.

## బస్సు సౌకర్యం కల్పించాలని డిపో మేనేజర్ కి వినతిపత్రం సమర్పించిన గ్రామస్తులు

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండల కేంద్రంలోని అన్నారం, చించొళ్ళి, కిష్టాపూర్ గ్రామాలకు చదువుకోవడానికి వెళ్లవలసిన విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారని, ఉదయం పాఠశాలకు వెళ్లడానికి సరైన సమయంలో బస్సు లేకపోవడంతో ప్రతిరోజు విద్యార్థు లు నడుచుకుంటూ పాఠశాలకు వెళ్తున్నారని గ్రామ మాజీ సర్పంచులు పుల్లేని బాబురావు,కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ జగదీష్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఆయన స్పందించి త్వరలోనే సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొంబాయి రాము, మేత్రి సాయి తదితరులు ఉన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో జరిగిన మోసాలపై విచారణ.

**సూర్య - మోపాల్**

యాసంగి ధాన్యం కొనుగోళ్లలో జరిగిన మోసాలపై విచారణ చేసి రైతులకు న్యాయం చేయాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ఆదేశించారు. మోపాల్ మండలంలోని సిర్పూర్ గ్రామానికి చెందిన రైతులు 745 బస్తాల ధాన్యం విక్రయిస్తే 560 బస్తాలకు మాత్రమే ట్రాక్ షిట్ లో చూపించడం పై ఈ నెల 16న ప్రజావాననిలో పౌర సరఫరా ల శాఖధికారి వినతి పత్రం ఇచ్చారు. అధికారులు స్పందించాక పోవటంతో భారతీయ కిషన్ సంఘ్ సహకారంతో రైతులు రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషన్ ఛైర్మెన్ కోదండ రెడ్డి ని కలిసి అన్యాయం జరిగిందటు ఆధారాలు చూపించారు. స్పందించిన ఆయన కలెక్టర్ ను సంప్రదించాలని చేప్పారు. ఈ మేరకు సిఫార్సు లేఖను అదనపు కలెక్టర్ అంద జేశారు. కిషన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు సాయి రెడ్డి కోశాధికారి భూమారెడ్డి, నగర అధ్యక్షుడు దశరథ్ రెడ్డి, పోతన్న, రాజు, ఇంద్రయ్య, గణేష్ ఉన్నారు.

## గ్రామాలలో పారిశుద్ధ పనులను తనిఖీ చేసిన అధికారులు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని సిద్దిరామేశ్వర్ నగర్ గ్రామం తో పాటు మండల కేంద్రంలో మంగళవారం డి ఎల్ పి ఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల అధికారులు పారిశుద్ధ పనులను పరిశీలించారు. ప్రస్తుతం వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని తడి పొడి చెత్తను వేరుచేసి డంపింగ్ యార్డ్ కు తరలించాలని సూచించారు. అలాగే ఆయా గ్రామాలలో ప్రతి ఇంట్లో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారా లేదా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజు కిరణ్ రెడ్డి, ఏపీవో రాధిక, గ్రామపంచాయతీ కార్యానిర్వాహణాధికారులు మహేష్ గౌడ్, అఖిల తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్స్ చార్టెడ్ అకౌంట్ డే సందర్భంగా సన్మానం

**ఆర్మూర్ ప్రతినిధి సూర్య.**



ఇంటర్నేషనల్ డాక్టర్స్ చార్టెడ్ అకౌంట్ డే సందర్భంగా వైన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ సభ్యులు పలువురిని ఘనంగా సన్మానించారు. ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న 12 మంది డాక్టర్లను మేమెంటో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రముఖ వైద్యులు ఎం జె డాక్టర్ మధుశేఖర్, భాను, శ్రీనివాస్ లను ఘనంగా సన్మానించారు. డాక్టర్లు ప్రమిద రెడ్డి అమృత్ రామిరెడ్డి రవికుమార్ అజయ్ కుమార్ మోహన్ రెడ్డి స్రవంతి రెడ్డి స్నేహ అపర్ణ గీత పల్లవి దీక్షిత దీప్తి సతీష్ ప్రవీణ్ కుమార్ రాజేష్ లను సన్మానించారు. అనంతరం చార్టెడ్ అకౌంటెంట్స్ ప్రవీణ్ తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ గ్రీన్ అధ్యక్షుడు ఆకుల రాజు సెక్రటరీ శ్రీనివాస్, ట్రెజరర్ గోపికృష్ణ, గుజరాతి నివేదన్, పోల్కం వేణు, రామకృష్ణ, ప్రకాష్, అల్జాపూర్ రాజేష్, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్లో అడ్మిషన్లు పెంచండి..

### - ఎంపీడీవో రాజేశ్వరి.

**సూర్య రామడుగు**



జిల్లా కలెక్టర్ సత్పతి ఆదేశానుసారం స్వయం సహాయక సంఘాల్లోని మహిళలను విద్యావంతులను చేయటంలో భాగంగా ఎస్ఎస్సి ఇంటర్ ఓపెన్ స్కూల్లో చేర్పించి విద్యావంతులను చేయుటకు కృషి చేయాలని మండల అభివృద్ధి అధికారి శ్రీమతి రాజేశ్వరి సూచించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయిలో పర్యవేక్షణ నమోదు కోసం కన్వీనర్ గా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండల విద్యాధికారి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఓపెన్ స్కూల్ సెంటర్ కోఆర్డినేటర్లతో ఏర్పాటు చేశామన్నారు. గ్రామస్థాయిలో కన్వీనర్ గా పంచాయతీ కార్యదర్శి సిసి వివో ఏలు సమన్వయంతో పనిచేసే వంద శాతం నమోదు పూర్తి చేయాలని సూచించారు. ఎంఈఓ అంబటి వేణు కుమార్ మాట్లాడుతూ అర్హత గల సభ్యులందరినీ జూలై 12వ లోగా మీసేవ కేంద్రాల ద్వారా ఎన్రోల్మెంట్ చేయించాలని కోరారు. ఏపీఎం ప్రభాకర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష ఓపెన్ స్కూల్లో రాయడానికి దరఖాస్తుదారుడు ప్రాథమిక అక్షరాస్యత నైపుణ్యాలను కలిగి ఉండాలి. వాటిలో చదవడం రాయడం సామర్థ్యం ఉండాలి అని ఒకటి నుండి తొమ్మిదవ తరగతి చదివిన వారు లేదా ఎస్ఎస్సి ఫెయిల్ అయిన వారు అర్హులని తెలిపారు. ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ రంగనాథ్ శర్మ మాట్లాడుతూ టీసీ లేదా పుట్టిన తేదీ రుజువు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు మరియు మీ సేవలో అప్లై చేసి ఒక కాపీని కోఆర్డినేటర్ కు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా సంఘం గ్రూప్ సభ్యులు సీసీలువిఓఏలు పాల్గొన్నారు.

## అక్రమ అటవీ ఆక్రమణలను గుర్తించి చర్యలు చేపట్టిన అటవీశాఖ అధికారులు

**సూర్యఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి ఫారెస్ట్ రేంజ్ అధికారి చరణ్ తేజ ఆధ్వర్యంలో కళ్యాణి బీట్ పరిధిలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో, అటవీ భూమిపై జరిగిన అక్రమ ఆక్రమణలను తొలగించి భూమిని తిరిగి స్వాధీనంలోకి తీసుకున్నారు. అటవీ శాఖ సిబ్బంది కంధకాలు తవ్వి స్పష్టమైన హద్దులు ఏర్పరిచారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్,మాట్లాడుతూ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాజ్ కుమార్ పాల్గొన్నారు . అక్రమంగా అటవీ భూమిని ఆక్రమించిన వ్యక్తులపై సంబంధిత సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేయడమయ్యిందనీ తెలియజేశారు. అటవీ శాఖ హెచ్చరిక చేస్తూ, అటవీ భూములను ఆక్రమించాలనే యత్నాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అడవులను పరిరక్షించడంలో ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని అన్నారు ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి...!

### - బిల్లులు విడతల వారీగా ఖాతాలో జమవుతాయి..!

### - ఎంపీడీవో అతినారపు ప్రకాష్

**సూర్యఎల్లారెడ్డి.**



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎల్లారెడ్డి ఇంచార్జి ఎంపీడీవో.అతి నారపు ప్రకాష్ అన్నారు. మంగళవారం ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణాలు వేగవంతంగా చేపడితే విడతల వారీగా బిల్లులు లబ్ధిదారుల ఖాతాలో జమ అవుతాయని తెలిపారు అనంతరం గ్రామపంచాయతీ పరిసరాలను పరిశీలించి గ్రామంలో మురికి కాలువలు పరిసరాల పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని పంచాయతీ కార్యదర్శి కి సూచించారు ఆయనతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కోతుల నివారణకు చర్యలు చేపట్టాలి

### - బిజెపి పట్టణ అధ్యక్షుడు అగల్ దివిటి రాజేష్...!

**సూర్యఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో కోతులు, కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు ఆగల్ దివిటీ రాజేష్, బిజెపి రాష్ట్ర నాయకులు బత్తిని దేవేందర్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కార్యాలయం సిబ్బందికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోతులు, కుక్కలు, మనుషులపై దాడి చేస్తున్నాయని దీంతో పట్టణంలోని రహదారులపై కాలినడకన వెళ్లేవారు భయాందోళనకు గురి అవుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు, అగల్ దివిటి రాజేష్ మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు బత్తిని దేవేందర్, వంగపల్లి కాశీనాథ్ గుప్తా, కుశల కంటి శంకర్ తో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీవో

### - ప్రభాకర్ చారి

**సూర్య, నాగిరెడ్డిపేట్**



మండలంలోని బొల్లారం గ్రామంలో 13 మంది లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రభాకర్ చారి గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్ తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రభాకర్ చారి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతున్న లబ్ధిదారులు వారం రోజుల్లో బేస్మెంట్ లెవెల్ నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. బొల్లారం గ్రామంలో 13 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించారని అందులో 10 బిస్మెట్ లెవెల్లో ఉన్నాయని తెలిపినారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు చేపడుతున్నందుకు ఏమైనా సమస్యలుటే తమకు తెలిపాలని సూచించారు. ఇందుకోసం మూడు దశలను బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.ఎంపీడీవో వెంట గ్రామ కార్యదర్శి సంతోష్ కుమార్ తదితరులు ఉన్నారు.